విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఉభయ గోదావరి జిల్లాల్లో 4గంటల వరకు 63.28 శాతం ఓటింగ్ నమోదు
- మందకొడిగా పోలింగ్ ప్రక్రియ
- పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ పూరి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఎట్టకేలకు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో మొత్తం మూడు లక్షల 14 వేల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోగా కేవలం 63% మాత్రమే పోలింగ్ నమోదవడం ఆశ్చర్యానికి గురిచేసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఒకవైపు పిడిఎఫ్, మరోవైపు కూటమి ప్రభుత్వం తమ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి విపరీతమైన ప్రచారం చేసినప్పటికీ ఊహించిన స్థాయిలో ఓటింగ్ నమోదు కాలేదు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెట్రి సెల్వి ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రత చేపట్టి ఎన్నికల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు వివిధ రూపాల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఓటింగ్ శాతం మాత్రం పెరగలేదనే చెప్పాలి. ఏలూరు జిల్లాలో మొత్తం 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఒక్క ఏలూరులోని 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పోలింగ్ ముగిసే నాలుగు గంటల సమయానికి 1,99,325 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో 4,669 మంది పట్టభద్రులకు 12 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా సాయంత్రం 4 గంటల సమయానికి 3,140 ఓటు వినియోగించుకోవడంతో 73.03 పోలింగ్ నమోదయ్యింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 64,471 మంది పట్టభద్రులకు 95 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 4 గంటల సమయానికి 43,670 మంది పట్టభద్రులు ఓటు వినియోగించుకోవడంతో 67.74 శాతం పోలింగ్ ▶మిగతా 2లో..

పోలింగ్ సరళి కలెక్టర్ పర్యవేక్షణ

నాలుగు గంటలకు 60.3 శాతం నమోదు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికలు తూర్పుగోదావరి జిల్లాలో ముగిసాయి. సాయంత్రం నాలుగు గంటలకు 60.3 శాతం ఓటింగ్ నమోదయినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లాలో మొత్తం 62 వేల 970 మంది ఓటర్లకు గాను 92 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం నాలుగు గంటలకు ముగిసాయి. పది గంటల వరకు మందకొండిగా సాగినప్పటికీ ఆతరువాత ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూకట్టారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ అప్పటికే క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కొన్ని చోట్ల కల్పించారు. కలెక్టర్ పి.ప్రశాంతి తన కార్యాలయం నుంచి పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో ▶మిగతా 2లో..

పోలింగ్ కేంద్రాలు ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసామని జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అన్నారు. గురువారం జిల్లాలో ఏర్పాటు చేసిన ఉండి, ఆకివీడు, భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల వివిధ పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ జిల్లా లోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు ▶మిగతా 2లో..

అలంకారప్రాయంగా బీఎస్ఎన్ఎల్ టవర్

- 30 గ్రామాలకు ఏకైక టవర్
- పనిచేయని సిగ్నల్స్ - పట్టించుకోని అధికారులు
- మూన్నాళ్ళ ముచ్చటగా 4జి సేవలు

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని బండ్లబోరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ సేవలు సక్రమంగా పనిచేయక టవర్ అలంకారప్రాయంగా మిగిలింది. ఏజెన్సీ ప్రాంతంలోని సుమారు 30 గ్రామాలలోని ప్రజలకు చరవాణి ద్వారా సమాచార సేవలు అందించటానికి కొన్ని సంవత్సరాల క్రితమే బిఎస్ ఎన్ఎల్ ఏర్పాటు చేశారు.

అధికారులు పట్టించు కోకపోవడంతో సిగ్నల్స్

ఎప్పుడు సక్రమంగా రావటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఆయా గ్రామాలకు ఇతర నెట్వర్క్ సంబంధించిన టవర్స్ లేకపోవటం వలన బిఎస్ఎన్ఎల్ ఆధార మైంది. ఏకైక టవర్ అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వలన వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు.

మూన్నాళ్ళ ముచ్చట

కొద్ది రోజుల క్రితమే ఏర్పాటు చేసిన 4జి సేవలు కూడా మూన్నాళ్ళ ముచ్చటగా మారాయి. 4జి సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సిగ్నల్ సమస్య తొలగిపోతుందనుకున్నారు. అవి ప్రారంభించి నప్పటి నుండి కూడా పనిచేయని సిగ్నల్స్ తో వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రోజుల తరబడి సిగ్నల్స్ పనిచేయక పోయినా అధికారులు పట్టించుకోకపోవడంతో బిఎస్ఎన్ఎల్ ▶మిగతా 2లో..

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియలో భాగంగా కాకినాడ శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 106లో మధ్యాహ్నం సాధారణ పౌరులతో కలిసి క్యూలైన్‌లో నిలబడి ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 98 కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ చిన్న చిన్న సంఘటనలు మినహా అంతా ప్రశాంతంగా సాగిందన్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ బాక్సులకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లకు పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సి.ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను గురువారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆరు జిల్లాలలో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, అనంతరం బ్యాలెట్ బాక్సులు ఏలూరు లోని కౌంటింగ్ సెంటర్ కి చేరుకుంటాయని, మార్చి మూడో తేదీన కౌంటింగ్ జరగనున్న దృష్ట్యా అప్పటివరకు స్ట్రాంగ్ రూములలో బ్యాలెట్ బాక్స్‌లకు పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. మార్చి 3 తేదీ ▶మిగతా 2లో..

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర-లింగపాలెం: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు లింగపాలెం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో78శాతం ఓట్లు పోలయ్యాయి. సింగగూడెం ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 1596 మంది ఓటర్లు ఉండగా1241మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో 775మంది పురుషులు,466 మంది మహిళలు ఉన్నారు.బ్యాలెట్ బాక్సులను ఏలూరులోని సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు.జోనల్ ఆఫీసర్ సంధ్య, లింగపాలెం తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో వాణి ఎన్నికలను పర్యవేక్షించారు. రూట్ ఆఫీసర్‌గా లింగపాలెం రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు విధులు నిర్వర్తించారు.

కాళ్లలో 70% ఓటింగ్

విశాలాంధ్ర- కాళ్ళ : ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాళ్ళ మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. కాళ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ బూత్ లలో 1465 మంది ఓటర్లకు గాను 1028 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ జి.సుందర్ సింగ్ తెలిపారు. 70.17% ఓటింగ్ జరిగినట్లు ఆయన స్పష్టం చేశారు. భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్, ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కలిదిండి మండలంలో 1359 మంది ఓటు వినియోగం

విశాలాంధ్ర - కలిదిండి: ఉమ్మడి కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో16, 17 బూతులలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండలంలో మొత్తం 1633 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా వారిలో 1359 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అధికారి బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బయట నుంచి పరిశీలించారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట భద్రత

(1వ పేజీ తరువాయి)

ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. బ్యాలెట్ బాక్సుల స్వీకరణ కేంద్రంలోని సిబ్బంది బ్యాలెట్ బాక్స్ ల స్వీకరణ సమయంలో బాక్స్ లకు ఉన్న సీల్లను నిశితంగా పరిశీలించాలని అనంతరం స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది వాటిని నిర్దేశించిన ప్రదేశంలో చేర్చాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అందించేందుకు పోలింగ్ స్టేషన్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటర్లలో సిబ్బంది వారికి కేటాయించిన బ్యాలెట్ బాక్సులను మాత్రమే తీసుకోవాలన్నారు. ఇందుకోసం హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటుచేసినట్టు తెలిపారు. బ్యాలెట్ బాక్సుల స్వీకరణ కేంద్రంలో సిబ్బందికి అవసరమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం, అల్పాహారాలను ఎప్పటికప్పుడు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం కౌంటింగ్ కేంద్రంలో భద్రతకు ఏర్పాటు చేసిన సిసి పర్యవేక్షణ కేంద్రాన్ని, కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాటుచేసిన టేబుళ్ల ఏర్పాట్లను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓలు అచ్యుత్, అంబరీష్, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్, ప్రభృతులు పాల్గొన్నారు.

టవర్

(1వ పేజీ తరువాయి)

వినియోగదారులు విరక్తి చెందుతున్నారు.

కరెంట్ ఉంటేనే సిగ్నల్స్

ఈ టవర్ సిగ్నల్స్ పూర్తిగా కరెంట్ పై ఆధారపడి ఉన్నాయి. విద్యుత్ పోయిన మరుక్షణమే సిగ్నల్స్ ఆగిపోతున్నాయి. సోలార్ సిస్టం ఉన్నప్పటికీ కూడా విద్యుత్ పైన సిగ్నల్స్ ఆధారపడి ఉండటం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినియోగదారులు పేర్కొంటున్నారు.

టవర్ వద్ద మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వలన ఆ ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల సేవలను మెరుగుపరచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎస్పీ తనిఖీ

(1వ పేజీ తరువాయి)

చేశామన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా రూట్ మొబైల్ పార్టీలను, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంటే ప్రత్యేక బృందాలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు భీమవరం డిఎస్పీ శ్రీ ఆర్.జయ సూర్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.పుల్లారావు, సంబంధిత పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యవేక్షణ

(1వ పేజీ తరువాయి)

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు దిశ నిర్దేశం చేసారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వేరే వారు లోపలికి వెళ్ళకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు సోమలాంబ సెప్టుల్ మున్సిపల్ పాఠశాల పోలింగ్ కేంద్ర 69లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజమండ్రి సిటీ ఎంఎల్ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ సాయి కృష్ణ థియేటర్ వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

నమోదయ్యింది. తూర్పుగోదావరి జిల్లాలో 62,970 పట్టభద్రుల ఓటర్లకు 92 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 4 గంటల సమయానికి 37,799 మంది పట్టభద్రులు ఓటు వినియోగించుకోవడంతో 60.03 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఏలూరు జిల్లాలో 42,282 మంది పట్టభద్రుల ఓటర్లకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 4 గంటల సమయానికి 27,219 మంది పట్టభద్రులు ఓటు వినియోగించుకోవడంతో 64.37 శాతం ఓటింగ్ నమోదయింది. అదేవిధంగా కాకినాడ జిల్లాలో 70,540 మంది పట్టభద్రుల ఓటర్లకు 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా నాలుగు గంటల సమయానికి 41,629 మంది పట్ట బదులు ఓటు వినియోగించుకోవడంతో 59.01 శాతం పోలింగ్ నమోదయింది. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న 70,052 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లకు గాను 93 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా నాలుగు గంటల సమయానికి 45,598 మంది పట్టభద్రులు ఓటు వినియోగించుకోవడంతో 65.43 శాతం పోలింగ్ నమోదయ్యింది. కాగా ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న 3,14,984 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఆరు జిల్లాల్లో కలిపి 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 63.28 శాతం మాత్రమే నమోదయింది. నాలుగు గంటల సమయానికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్నవారిని మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించారు. పోలింగ్ ప్రారంభం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెట్రీ సెల్వి, ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, ఇతర జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను నిరంతరం తనిఖీ చేస్తూనే ఉన్నారు. పట్టభద్రుల ఎన్నికలకు పోలింగ్ శాతం భారీగా పెంచాలని ఉద్దేశంతో 27వ తేదీన అన్ని పాఠశాలకు సెలవులు సైతం ప్రకటించినప్పటికీ ఊహించిన స్థాయిలో ఓటింగ్ పెరగకపోవడం ఇటు అధికారులను అటు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేసింది. వాస్తవానికి ఓటింగ్ 75 శాతం వరకు నమోదవుతుందని అందరూ భావించినప్పటికీ ఫలితాలు మాత్రం అందుకు విరుద్ధంగా 65 శాతానికి పరిమితమైంది.

వేగంగా మైనర్ డ్రైన్ పూడికతీత పనులు

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలంలో పందికోడు మైనర్ డ్రైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. సుమారు ఆరు కిలోమీటర్లు ముర్రుగు కాలువ పనులు జరుగుతున్నాయి. పడమర విప్పర్రు గ్రామ పంట పొలాల శివారు మొదలైన ఈ కాలువ పనులు నిడమర్రు మండలం గుణపర్రు

గ్రామం వద్ద పందికొడు మేజర్ డ్రైన్ కలిసే చోట వరకు డ్రైన్ పనులు జరుగుతున్నాయి. ఐదు మీటర్ల వెడల్పులతో ముర్రుగు కాలువ పనులు జరుగుతున్నాయి. వేగంగా జరుగుతున్న పనులు చూసి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2010 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ముర్రుగు కాలువ పనులు జరగలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేసి ముర్రుగు కాలువ పనులు ప్రారంభించారని రైతులు అంటున్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు కాల్వలు పంట బోదెలపై దృష్టిపెట్టి పనులు వేగవంతంగా చేస్తున్నారని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా అఖండ అన్న సమారాధన

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం ,పాలకోడేరు గ్రామం మోగల్లు రోడ్డు సుబ్రహ్మణ్యపురం పంటోట్టి శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకుని గురువారం అఖండ అన్న సమారాధన దాతలు,భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పరిసర గ్రామ ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి ప్రత్యేక పూజా విశేష అభిషేకాలు,రుద్ర హోమం శాంతి కళ్యాణ మహోత్సవం అనంతరం శివరాత్రి మరుసటి రోజు అఖండ అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, పెద్దలు, భక్తులు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-టి నరసాపురం : మండలంలోనిర్వహించిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం నాలుగు గంటలకు ముగిశాయి. పట్టభద్రులు పలు ప్రాంతాల నుండి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో

మొత్తం 918 మంది ఓటర్లకు గాను 632 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు -454, స్త్రీలు 180 మంది మొత్తం 68.85 శాతంగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి ఎస్ సాయిబాబా తెలిపారు. ఉదయం మందకొడిగా సాగిన ఎన్నికలు మధ్యాహ్నం నుండి ఊపందుకున్నాయి. ఉదయం 11 గంటలకు కేవలం 21 శాతం, 1 గంటకు 30శాతం మాత్రమే నమోదుకాగా సాయంత్రానికి 68.85 శాతం నమోదైంది. ఎన్నికల ప్రక్రియను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పోలింగ్ కేంద్రాల వద్ద పరిశీలించారు.

విద్యావంతులు ఓటు వినియోగానికి ముందుకు రావడం శుభ పరిణామం : బడేటి

-ఏలూరులో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చంటి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : విద్యావంతులైన ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కు వినియోగించేందుకు పెద్ద ఎత్తున ముందుకు రావడం శుభపరిణామమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తిని కలిగించే విషయంలో పట్టభద్రులైన ఓటర్లలో సందేశాత్మకంగా పయనం సాగించామని గుర్తుచేశారు. ఏలూరులో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక 12 పంపుల సెంటర్‌లోని గాంధీనగర్ నగర పాలక ఉన్నత పాఠశాలలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఓటర్లను కలుసుకుని ఓటింగ్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందనేది అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సెయింట్ గ్జేవియర్ హైస్కూల్, ఏఆర్‌డిజికె స్కూల్, కేపిడిటి హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ ఎన్నికల్లో ఆదర్శవంతమైన సందేశాన్ని ఇచ్చేం దుకే తాను కూడా ఓటు హక్కు వినియోగించుకున్నానని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఆయన వెంట కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, పూజారి నిరంజన్, నెరుసు గంగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, వందనాల శ్రీనివాస్, అమరావతి అశోక్, చోడే బాలు, మంచెం మైబాబు, ఘంటా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆశ్రం వైద్య కళాశాలలో బయోఫెస్ట్

విశాలాంధ్ర-ఏలూరు: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు ఆశ్రం వైద్య కళాశాలలో బయో కెమిస్ట్రీ శాఖ ఆధ్వ ర్యంలో బయో ఫెస్ట్ అనే మేథో కార్యక్రమం దిగ్విజయంగా జరిగినట్లు ఆశ్రం సీఈవో తెలిపారు. బయో కెమిస్ట్రీ కి సంబంధించిన పెయింటింగ్, గోరింటాకు, రంగోలి,ఫన్ విత్ బయో కెమిస్ట్రీ వంటి వివిధ రకాలైన పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.బి.ఎస్. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో బయో కెమిస్ట్రీ పట్ల ఆసక్తిని పెంచడానికి దోహదపడతాయని సీఈఓ పేర్కొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు : కేసులు నమోదు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు దాడులు నిర్వహించారు. లింగపాలెం మండలం యడవల్లిలో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు చేశారు. ఇ.సూరిబాబు తయారు చేస్తున్న నాటు సారా స్థావరంపై జరిపిన దాడులలో 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ స్థావరంపై జరిగిన దాడిలో రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పరారు కావడంతో ఇతనిపై కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా మద్యం విక్రయాలు నిలిపివేయగా నిబంధనలను అతిక్రమించి రాఘవపురంలో మద్యం అమ్మకాలు చేస్తున్న డి.శ్రీనివాస్‌ను పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి ఆరు క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇదే గ్రామంలో డ్యూటీ పెయిడ్, నాన్ డ్యూటీ పెయిడ్ కేసులో నిందితులైన ఇద్దరిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ అశోక్,ఎస్సైలు నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత, జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఆఫీసర్ ఆవులయ్య ఆదేశాలు ప్రకారం దాడులు జరిగినట్లు సీఐ తెలిపారు.



పేదల సొంతింటి కల నెరవేర్చాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పేద కుటుంబానికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. గురువారం సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వేల్పూరు అయ్యప్ప స్వామి గుడి వద్ద ఇళ్ళ స్థలాలు అర్జీలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలు సొంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా సొంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించి ఇళ్ళు లేని పేదలను ఆదుకోవాలని భీమారావు కోరారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, రాష్ట్ర సమితి సభ్యురాలు వై. నాగలక్ష్మి, జక్కంపూడి సత్యనారాయణ, ఎన్. రామశ్రీను తదితరులు పాల్గొన్నారు.

మార్చి మూడు నుంచి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర- భీమవరం టౌన్: మార్చి మూడో తేదీ నుండి 15వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి, ఇ.వి.వి.ఎస్. ఎస్.ఎస్.ఎస్.బి.ఎల్. నారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను సంబంధిత స్టడీ సెంటర్స్ (ఏ వన్ సెంటర్) నుండి పొందవలసిందిగా, హాల్ టికెట్లను ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి అధికారిక వెబ్సైట్‌లో పొందుపరచబడినవి అని అభ్యాసకులు నేరుగా డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చునని ఆయన తెలిపారు.

రిసెప్షన్ సెంటర్‌కు బ్యాలెట్ బాక్సులు

విశాలాంధ్ర -భీమవరం: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 20 మండలాల్లోని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్ లను భీమవరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్‌కు గురువారం రాత్రికి చేరుకున్నాయి.

పరిశీలన అనంతరం వీటిని ఏలూరులోని స్ట్రాంగ్ రూములో భద్ర పరచనున్నామని ఓట్ల లెక్కింపు మార్చి 3న ఏలూరు జిల్లా ఏలూరులో నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన అబ్దుల్ కలామ్

విశాలాంధ్ర - భీమవరం : స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక స్ఫూర్తినిచ్చిన మహోన్నత దేశభక్తుడు అబ్దుల్ కలామ్ ఆజాద్ చిరస్మరణీయుడని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎంవి రమణ అన్నారు. వీరమ్మ పార్క్ పక్కన ఆజాద్ విగ్రహం వద్ద ముస్లిం కమిటీ, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి వారోత్సవాల ముగింపు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముందుగా ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భీమవరం ముస్లీం కమిటీ కార్యదర్శి ఎండి సాబు మాట్లాడుతూ నవంబర్ 11 ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. జిల్లా సర్వోదయ మండలి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆజాద్ చేసిన విద్యా సంస్కరణలు ఈనాటికీ కొనసాగుతున్నాయని అన్నారు. భావి తరాలకు మహనీయుల చరిత్రను తెలియజేసేందుకే ఇటువంటి జయంతి, వర్ధంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో ముస్లిం కమిటీ ఎండి హుస్సేన్, షేక్ అన్సారీ, ఎండి ఖలీల్, షేక్ బాజీ, ఎండి జానీ లు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జీవిత చరిత్రపై వివరించారు.

పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్‌లో పర్యవేక్షించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ కె.వెట్రిసెల్వి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ , సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు సిబ్బందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి పట్టభద్ర ఓటర్ల సమస్యలపై కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫోన్ కాల్స్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని, వాటిపై సిబ్బంది తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఓటర్లు తెలియజేసే ప్రతీ సమస్యను తప్పనిసరిగా నమోదు చేయాలని, వాటి పరిష్కార విధానాన్ని కూడా నమోదు చేయాలని సిబ్బందిని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

మార్చి 2న ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సంఘ ఎన్నికలు

విశాలాంధ్ర -ఏలూరు: మార్చి 2వ తేదీ ఆదివారం రోజున ఏలూరు జిల్లా ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా ట్రెజరీ,ఏలూరు ప్రాంగణంలో జరుగుతాయని రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కృష్ణంరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ హసీనా బేగం, సహాయ ఎన్నికల అధికారిగా షేక్ ఫయాజ్ అహ్మద్, ఎన్నికల పరిశీలకురాలిగా జె.కరుణ వ్యవహరిస్తారని తెలిపారు.ఏలూరు జిల్లాలోని యావన్మంది ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఉద్యోగులు ఈ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫీర్ అహమ్మద్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 33/11కె వి, బండి వారి గూడెం, రాజు పోతేపల్లి సబ్ సెక్షన్ లలో వార్షిక మరమ్మతులు, లైన్ల ప్రక్కన చెట్లు తొలగించడానికి ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆయా సబ్ సెక్షన్‌ల పరిధిలో 11కె వి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వచ్చే నెల 3 నుంచి ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి మూడవ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకట లక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ హాల్ టికెట్లను ప్రభుత్వ వెబ్ సైట్ లేదా ఓపెన్ స్కూలు అధికృత స్టడీ సెంటర్ల కో-ఆర్డినేటర్ల నుండి పొందవచ్చునని డీఈవో తెలిపారు.

పట్టిసం హుండీ ఆదాయం రూ. 42,31,878

విశాలాంధ్ర - పోలవరం: శ్రీభద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఉత్సవాల 3 రోజులకు సంబంధించి హుండీ ఆదాయం లెక్కించినట్టు దేవస్థానం ఈవో చాగంటి సురేష్ నాయుడు తెలిపారు.పట్టిసం ఆలయానికి రూ.42 లక్షల31వేల 878లు ఆదాయం వచ్చిందన్నారు.300 దర్శనానికి రూ.10 లక్షల75 వేల800లు,20 దర్శనానికి రూ. 3 లక్షల39వేల 740లు, కేశఖండనకు 720, ఇతర హుండీలకు రూ. 14 లక్షల40వేల 780లు,లడ్డు ప్రసాదానికి రూ. 2 లక్షల16వేలు, కొబ్బరికాయలకు రూ.1 లక్ష33వేలు, మహిళల కేశఖండనకు రూ.7100, శ్రీవారి అన్నదానానికి రూ.1 లక్ష 26 వేల,978లు ఆదాయం వచ్చిందన్నారు.

భీమవరంలో ఓటు వేసిన ప్రముఖులు

విశాలాంధ్ర -భీమవరం: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో గురువారం పట్టణంలోని పివిఎస్ఎం మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో కేంద్ర

ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, విధాన పరిషత్ ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర - పెనుమంట్ర: గురువారం పెనుమంట్ర జిల్లా పరిషత్ హైస్కూల్ పి ఎస్ నెంబర్ 410, బ్రాహ్మణ చెరువు ఎంపీపీ స్కూల్ పి ఎస్ నెంబర్లు 408, 409 లో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బంది పడకుండా చూడాలని స్థానిక తహసిల్దార్, ఎలక్షన్ అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుండి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలి వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని అన్నారు. అనంతరం జిల్లాలోని 20, మండలాల్లోని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్తుతో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ భీమవరం రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.

మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 72.57 శాతం ఓట్లు పోలైనట్లు మండల ఎన్నికల అధికారి తహసిల్దార్ వై. రవికుమార్ తెలిపారు. మండలంలో మూడు పోలింగ్ స్టేషన్లో 2133 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 1548 మంది వాటర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలక్షన్ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

66% పోలింగ్

విశాలాంధ్ర- పాలకోడేరు : ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గురువారం జరిగిన ఎన్నికలలో 66.47 శాతం ఓటింగ్ పోలైనట్టు ఎన్నికల పరిశీలన అధికారి, పాలకోడేరు మండల తహసిల్దార్ ఎన్. భారతి విజయలక్ష్మి తెలిపారు. మండల వ్యాప్తంగా 2374 ఓటర్లు ఉండగా 1578 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించినట్లు తెలిపారు. ఇందులో 939 పురుషులు, 639 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలకోడేరు ఉన్నత పాఠశాలలో మూడు బూతులు కేటాయించగా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగాయన్నారు. ఎక్కడ ఏ విధమైన అవాంఛనీయమైన సంఘటన జరగకుండా పాలకోడేరు పోలీస్ సిబ్బంది నిర్విఘ్నంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆ దర్జీ... ఎంచక్కా దర్జాగా...సిబిఎన్ లెక్క

- సీఎం పోలికతో టైలరింగ్ వృత్తితో జీవనం సాగిస్తున్న నిరుపేద
- తొలుత ఎన్టీఆర్... తదుపరి చంద్రబాబు వీరాభిమాని
- పత్తేపురంలో ఓ పేద టైలర్ ఆదర్శ జీవనం
- నేడు టైలరింగ్ దినోత్సవం



విశాలాంధ్ర- ఉంగుటూరు : ఏమిటీ మేం పై చిత్రంలో చూస్తున్నదేమిటి? మన ముఖ్యమంత్రి కుట్టుమిషన్ మీద.... ఆశ్చర్యంగా ఉందే? అనుకుంటున్నారా? మీకు అంతటి ఆశ్చర్యం కలగడంలో వింతేమీ లేదు. అక్కడ కనిపిస్తున్నది

సీఎం నారా చంద్రబాబు నాయుడువలే కనిపిస్తున్న చంద్రబాబు నాయుడు వీరాభిమాని. ఫిబ్రవరి 28 టైలరింగ్ డే సందర్భంగా చంద్రబాబు నాయుడు పోలికలతో ఉన్న ఈ దర్జీని కలిసినప్పుడు ఈ దర్జీ కథ తెలియవచ్చింది. టైలర్స్‌డే నేపథ్యం పరిశీలిస్తే 1845 లో ఫిబ్రవరి 28న అమెరికన్ యంత్ర వేత్త విలియమ్ హోవే దృశ్యమాన ఆవిష్కర ణయే కుట్టు మెషిన్. ఇది ప్రపంచ వ్యాప్తంగా వస్త్రాలకి ఆకార ప్రయోజనం కల్పించి, ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో ఉపాధి మార్గంగా మారింది. కాని ప్రపంచీకరణ ప్రభావంతో రెడీ మేడ్ దుస్తులు మార్కెట్‌ను ప్రభావితం గావించడం తో కుట్టుమెషిన్ పై ఆధారపడి జీవించే దర్జీల బతుకులు కుదేలవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా నిడమర్రు మండలం పత్తేపురం భాస్కర్ టైలర్స్ గా చెలామణీలో ఉన్న శ్రీరాప సత్యనారాయణను పలకరిస్తే ఆయన తన అనుభవాలు వెల్లడించారు.

నాకు ఎంతో సంతృప్తిగాఉంది

టైలరింగ్ మంచి వృత్తి. నన్ను అంతా చంద్రన్న డూప్ అంటుంటే నాకెంతో గర్వంగా ఉంటుంది. యువగళం పాదయాత్ర లో లోకేష్ బాబు నన్ను అభినందించడం నేను ఎప్పటికీ మరువ లేను. కూటమి సర్కార్ మా దర్జీలను తప్పక ఆదుకుంటుందని నా విశ్వాసం.

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఓట్ల పోలింగ్

విశాలాంధ్ర-మండవల్లి: ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ముగిసింది.

ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బూత్ నెంబర్ 18,18ఏ పోలింగ్ ముగిసే సరికి 1122 ఓట్లుకు 862 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో

నిలవగా, గెలుపు గుర్రాలు ఎవరనేది మార్చి 3న తేలనుంది.

అధికారుల నిర్లక్ష్యంతో మరో నిండు ప్రాణం బలి

బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో అపశ్రుతి

విశాలాంధ్ర- ముసునూరు: ఏలూరు జిల్లా ముసునూరు మండలంలోని బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో పుణ్య స్నానాల కోసం తమ్మిలేరు వద్ద ఏర్పాటుచేసిన స్నానపు ఘట్టాల వద్ద మహాశివరాత్రి పర్వదినాన స్నానమాచ రించేందుకుగాను నీటిలో దిగి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందగా ఉత్సవాల రెండవ రోజు 24 గంటలు గడవకముందే మరో వ్యక్తి ఆ ప్రదేశంలోనే నీట మునిగి మరణించడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. వరుసగా మూడు రోజుల పాటు నిర్వహించే బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో మొదటి రోజు తిమ్మక్కపాలెం గ్రామం సగర కులానికి చెందిన పేరిచర్ల మురళి, పేరిచర్ల ముని అనే ఒకే కుటుంబానికి చెందిన యువకులు తమ్మిలేరు స్నానపు ఘట్టాల వద్ద నీట మునిగి మరణించడం పాఠకులకు విధితమే.ఉత్సవాల రెండో రోజు ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఎచ్చు రాంబాబు (28) అనే వ్యక్తి స్నానపు ఘట్టాల వద్ద నీటిలో దిగి మరణించాడు. మృతుడు రాంబాబు వివాహితుడు కాగా ఒక కుమార్తె కూడా ఉంది. పుణ్య స్నానం కోసం నీటిలో దిగిన భక్తులు ఇలా వరుసగా రెండు రోజులు స్నానపు ఘట్టాల వద్ద మృత్యువాత పడటంతో భక్తులు భయాందోళనకు గురవుతూ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ్మిలేరు నీటిలో దిగి స్నానమాచరించే భక్తులు నీట మునిగితే రక్షించేందుకు గజ ఈతగాళ్ల ను మొదటి రోజు నుంచి అందుబాటులో ఉంచిన ప్పటికీ ఇలా వరుసగా రెండు రోజులపాటు భక్తులు మృత్యువాత పడడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

పశ్చిమలో 65.43 శాతం పోలింగ్

విశాలాంధ్ర -భీమవరం: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 93 పోలింగ్ కేంద్రంలకు గాను 70,052 ఓటర్లు నమోదు కాగా 65.43 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 10 గంటలకు 10.61 శాతం, 12 గంటలకు 27.31

శాతం, మధ్యాహ్నం 2 గంటలకు 45.06 శాతం నమోదయ్యింది. భీమవరం పివిఎస్ఎం గర్ల్స్ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించి సిబ్బందిని పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

పెంటపాడు మండలంలో 72% పోలింగ్

విశాలాంధ్ర-పెంటపాడు : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా పెంటపాడు మండలంలో 72.24% పోలింగ్ జరిగినట్లుగా అధికా రులు తెలిపారు. మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 1868 ఉండగా వీరిలో 1356 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బూత్ నెంబర్ 354 లో 481 మంది, 355 బూత్ నెంబర్ లో 447,

356 బూత్ నెంబర్ లో 428 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లుగా అధికారులు తెలిపారు.

కొయ్యలగూడెంలో 68.5 శాతం పోలింగ్

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్‌లో 1606 మంది ఓటర్లకు గాను 1100 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించు కున్నారని,

68.5% ఓట్లు పోలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. సుబ్బారావు తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, నియోజకవర్గ పరిశీలకులు పుచ్చ విజయ్ కుమార్ పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం జీలుగుమిల్లి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌కు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. కూటమి

బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మన పైన ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి రాజశేఖర్‌ను గెలిపిస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, మాజీ జెడ్పిటిసి బి. రాజబాబు, టిడిపి సీనియర్ నాయకులు పదం వెంకటకృష్ణ ,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

కట్టుదిట్ట ఏర్పాట్ల మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురంలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక ప్రారంభం అయ్యింది. మండల పరిషత్ కార్యాలయంలో ఒక పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని 19 గ్రామాల పరిధిలో 1679 మంది పట్టబద్రుల, ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వాహణాధికారిగా కపిలేశ్వరపురంతాహశీల్దార్ చిన్నారావు, విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రఘువీర్, మండపేట రూరల్ సీఐ పి దొర రాజు, అంగర ఎస్సై రవికుమార్, పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

జగ్గంపేటలో 70 శాతం పోలింగ్

విశాలాంధ్ర - జగ్గంపేట : ఉభయ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. జగ్గంపేట మండలంలో 1846 ఓట్లు ఉండగా 1339 మంది పట్టభద్రుల ఓట్లు హక్కును వినియోగించుకోవడంలో 70.5 శాతంగా పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఓట్లు హక్కుకు అవకాశం ఉంటుందని తహసీల్దార్ జెవిఅర్ రమేష్ తెలిపారు. మండల కేంద్రమైన జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం, సచివాలయం. 2, పంచాయితీ కార్యాలయం పోలింగ్ స్టేషన్లను కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ ఏంజెవి భాస్కర రావు పరిశీలించి, సిఐ వైఆర్కే శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు, ఆయన తనయుడు నవీన్ పోలింగ్ బూత్‌లను సందర్శించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, కాకినాడ జిల్లా వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రఘురాం, వైసిపి నాయకులు జాన్ వెస్లీ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా నవీన్ సతీమణి లక్ష్మీ దేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రాలను పెద్దాపురం ఆర్డీఓ రమణి పరిశీలించారు. అక్కడక్కడ వచ్చిన చిన్న చిన్న లోపాలను సంబంధిత అధికారులు సరిద్ధిద్దుకున్నారు. ఐతే ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మంత్రి పవన్ కృషితో పల్లెల్లో అభివృద్ధి

విశాలాంధ్ర - కాకినాడ : చితికిపోయిన గ్రామీణ అభివృద్ధి, అస్తవ్యస్తమైన పంచాయతీ వ్యవస్థలను ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గాడిలో పెట్టడంతో నేడు పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లింపు, స్టాంపు డ్యూటీ నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీలు అభివృద్ధిలో వెనుకబడ్డా యని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కూడా సరిగా వినియోగించలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ స్థితిలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ కృషితో రాష్ట్రంలో ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధిం చారని అన్నారు. ఆ గ్రామసభలలో ఆమోదించిన పనులను నాణ్యతతో, జవాబి దారితనంతో వేగవంతంగా పూర్తి చేయాలని పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆరు నెలల్లో 4,300 కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మాణం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 1,800 కిలోమీటర్లు మాత్రమే సిసి రోడ్లు వేశారని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 268 మినీ గోకులాలను నిర్మించగా మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఇప్పటికీ 22,500 గోకులాలు నిర్మించారని అన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో శాసనసభ్యులు పంతం నానాజీ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో స్టాంప్ డ్యూటీ నిధులు విడుదలయ్యాయని, వాటితో పాటు ఉపాధి హామీ పథకం నిధులతో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనులు నిర్మిస్తున్నారని అడబాల తెలిపారు .

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని విజ్ఞతతో వ్యవహరించి ఓటు హక్కు వినియోగించుకోవాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేఎస్ జవహర్ గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా దేవరపల్లిలో గురువారం పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ పట్టభద్రులు విజ్ఞతతో వ్యవహరిం చాలని అన్నారు గోపాలపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని అన్నారు మధ్యాహ్నం 12 గంటల వరకు 30 శాతంపోలింగ్ జరిగిందని వెంకటరాజు తెలిపారు. మాజీమంత్రి కేఎస్ జవహర్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగు తుందని అన్నారు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనిల్ తెలుగుదేశం పార్టీ నేతలు కోయిలమూడి చినబాబుఉప్పులూరి రామారావు గద్దే సుబ్రహ్మణ్యం యాగంటి వెంకటేశ్వరరావు, పెనుమత్స సుబ్బరాజు, దోనెల్లి గంగాధర్ యద్దనపూడి బ్రహ్మ రాజు, బల్ల సూర్యచక్రం, ఓరుగంటి లక్ష్మీపతి రాజు, కొట్టారు ధ్రువ కాంత్ , గద్దె కృష్ణారావు, బుల్లిన భాస్కర్, పెనమనేని సత్యనారాయణ, సత్యనారాయణ, చిలక రాజేష, కూచిపూడి చక్రవర్తి ,కంటిపూడి సుబ్బారావు జనసేన పార్టీ నేతలు కంబాల సత్తిబాబు, సూరిశెట్టి బాలు, దాసరి శేషారావు, పూలుమాటి నాని జాజిమొగ్గల శ్రీనివాస్, మాధవరపు వెంకటేశ్వరరావు ,పసుపులేటి శివ నాగ ప్రసాద్ బల్ల రాము బిజెపి నాయకులు దున్న సుమన్ బాబు ఓరుగంటి వెంకటపతి రాజు తెలుగు మహిళలు వీర మహిళలు పాల్గొన్నారు

పట్టభద్రుల పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో 77.55 శాతం పోలింగ్ జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, స్త్రీశక్తి భవనం, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈమూడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు (పీఓ) శివరామ్ కుమార్, జిఎస్ఆర్ శాస్త్రి, కెవివి, సత్యనారాయణ ఆధ్వర్యంలో 12 మంది అధికారులు, 36 మంది రెవెన్యూ, పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించారు. మండల వ్యాప్తంగా 1960 మంది ఓటర్లు ఉండగా 1520 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా కొత్తపేట ఆర్డీఓ పి శ్రీకర్ మండలంలోనున్న మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈఎన్నికల పక్రియలో మధ్యాహ్నం 12 గంటలకు 36.17 శాతం, రెండు గంటలకు 59.89 శాతం పోలింగ్ జరగగా 77.55 శాతం వద్ద ముగిసింది. తహసీల్దార్ కెజె ప్రకాస్‌బాబు, ఎస్సై ఎం అశోక్, ఎంపీడీఓ ఏ రాజు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

రాజశేఖర విజయం తథ్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం 151వ పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి పట్టభద్రులంతా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనే లక్ష్యంతో ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కర్రి వెంకటరామారెడ్డి, చింతా సురేష్ రెడ్డి, ఒంటిమి సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలంలో గురువారం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పోలీస్ బందోబస్తు నడుమ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం గండేపల్లి మండల వ్యాప్తంగా 1327 మందికి గాను 1017 మంది అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎలక్షన్ నిర్వహణ అధికారులు తెలిపారు. 42వ పోలింగ్ స్టేషన్ వద్ద 546, 43వ పోలింగ్ స్టేషన్ వద్ద నాలుగు 471 ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 723 మహిళలు 294 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎంజెవి భాస్కరరావు సందర్శించారు. 42, 43 బూత్‌లను పరిశీలించారు. ఎవరికీ ఏ ఇబ్బంది కలగకుండా మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో రెండు పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఎటువంటి గొడవలు, అల్లర్లు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని సిఐ తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దంపతులు

విశాలాంధ్ర - దేవరపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా దేవరపల్లి మండల పరిషత్ మెయిన్ స్కూల్లో గురువారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సుజాత దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని కోరారు . కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణరాజు ఓటు హక్కును వినియోగించుకున్నారు

భారత రాజ్యాంగంపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర-దేవరపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీన దేవరపల్లి జరిగే సమావేశానికి మహిళలు పాల్గొవాలని శ్రీ శక్తి మహిళా సంఘం అధ్యక్షురాలు షేక్ షఫీకా కుమారి తెలిపారు దేవరపల్లిలో మహిళా దినోత్సవం పై సిపిఐ ఎంఎల్ ప్రజా పోరాట సమితి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు సైబర్ క్రిములు నేరాలు వినియోగదారుల చట్టాలు సమాచార హక్కు చట్టం భారత రాజ్యాంగం పై అవగాహన జరుగుతుందని తెలిపారు మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షఫీకా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పోరాట సమితి నాయకులు కలిమి పూడి సుందరరావు కామన సత్యనారాయణ రేపూరి వెంకన్న బాబు షేక్ సవిన్న సిపిఐ ఎంఎల్ ప్రజా పోరాట సమితి ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షులు రేపూరి వెంకన్న కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర

శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025

కూటమి పాలనలో మితిమీరుతున్న అరాచకం

విశాలాంధ్ర - అనపర్తి : కూటమి ప్రభుత్వ పాలనలో అరాచకాలు, అక్రమాలు మితిమీరిపోతున్నా యని ప్రజలకు రక్షణగా ఉండే పోలీసులపైనే అధికార పార్టీ నాయకులు దాడులు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో గంజాయి, పేకాట,మద్యం మత్తులో అనేక అసాంఘిక కార్యకలాపాలు కొన సాగుతున్నాయని ఆరోపించారు. దీంతో యువత పెడదోవ పడుతుందని పరిస్థితి విస్తృత రూపం దాల్చక ముందే అధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు భయానకంగా మారుతుందని మాజీ ఎమ్మెల్యే అన్నారు.డబ్బు కోసం రాజకీయాన్ని వ్యాపారం చేయకూడదంటూ ఇంకా పలు విషయాలు వెల్లడించి ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే పలు ఆరోపణలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు),పోతుల ప్రసాద్ రెడ్డి, పడాల దుర్గాప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, సత్తి హరి ప్రసాద్ రెడ్డి, కర్రి గీతా సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కును వినియోగించుకున్న నాయకులు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండలానికి సంబంధించిన పలువురు నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి యువ నాయకులు మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ దంపతులు ఎంపీడీవో ఆఫీస్ 42వ పోలింగ్ స్టేషన్ వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల అధ్యక్షులు పోతుల మోహన్రావు ఆధ్వర్యంలో గండేపల్లి గ్రామానికి చెందిన పెళ్ళికొడుకు నూతన వరుడు విజయ్ 43 పోలింగ్ బూత్ వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆదిత్యలో ఘనంగా శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో గల ఆధ్యాత్మిక ప్రాంగణం నందు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య అధినేతలు డా నల్లమిల్లి శేషా రెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, పుష్పార్చన, నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఉదయం అభిషేకాలు సాయంత్రం కుంకుమార్చన, పుష్పార్చన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు ఆదిత్య అధినేతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొని కార్యక్రమం నిర్వ హించారు. ఆలయ అర్చకులు రామ శర్మ, ప్రసాద్ శర్మ పూజలు చేశారు.

ప్రశాంత వాతావరణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

పోలింగ్ విధానాన్ని పరిశీలించిన ఉన్నతాధికారులు

విశాలాంధ్ర - కొవ్వూరు : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగింది కొవ్వూరు నియోజకవర్గంమైన కొవ్వూరు తాళ్లపూడి చాగల్లు మండలాల్లో మొత్తం 15 బూత్లను ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. పోలింగ్ మందుకుడిగా కొనసాగింది సాయంత్రం నాలుగు అయ్యే తూర్పుగోదావరి జిల్లాలో 60 శాతం ఓటింగ్ నమోదు అయినట్లుగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇదిలా ఉండగా కొవ్వూరు తెదేపా సీనియర్ నాయకుడు దొమ్మేరు జమిందార్గా పేరు ఉన్న ఆంధ్ర షుగర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అ చ్చిబాబు, కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారిలు కొవ్వూరులోని పీఎం ఎం మునిసిపల్ ఉన్నత పాఠశాలలోనూ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు దేవరపల్లిలోని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నిరాశలో ఓటర్లు.. తాయిలాల కోసం ఎదురుచూపులు : ఇటీవల కాలంలో ఎన్నికలు అన గానే ఓటర్లు ఆయా పార్టీలు అందించే తాయిలాల కోసం ఎదురుచూస్తున్నారు. తాయిలాలు అందుతాయి అన్న ఆశతో ఎదురు చూశారు. అయితే ఎటువంటి తయిలాలు అందకపోవడంతో ఆ ప్రభా వం ఓట్ల శాతంపై పడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు ఎండ కూడా అధికం రావడంతో మరో కారణంగా కనిపిస్తోంది ముఖ్యంగా మేజర్ పంచాయతీలను కలిపే మూడు గ్రామాల జంక్షన్లో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తే పల్లెటూర్లో ఉన్న పట్టభద్రులు కూడా ఓటు హక్కును వినియోగించుకునే వారిని వాదనలు వినిపిస్తున్నాయి.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు

విశాలాంధ్ర - ఆలమూరు : ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆలమూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పెదపళ్ల పీహెచ్సీ వైద్యాదికారి డి సాయి కిషోర్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ (83), స్త్రీశక్తి భవనం(84), మండల విద్యాశాఖ (85) కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాలను తహసీల్దార్ కెజె ప్రకాష్బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవివి రాజా పరిశీలించారు. ఓటు వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు వైద్యారోగ్య సేవలను అందించారు. వైద్యారోగ్య ప్రతినిధులు కె శ్వేత, పి జయమణి, ఎస్ సంధ్యారాణి, ఈ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు కె సత్యనారాయణ, రామన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పికేఎల్ ఫోర్ కబడ్డీ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : బిక్కవోలు మండలం పందలపాకలో నిర్వహించబోయే పీకేఎల్-4 కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. గురువారం రామవరంలో మార్చి 30 తేదీన పందలపాకలో ప్రారంభం కాబోయే పికేఎల్ 4 పోస్టర్ ఎమ్మెల్యే నలమిల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడాల వెంకట రామారెడ్డి, ఎన్డీఏ నేతలు తదితరులు ఉన్నారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం

విశాలాంధ్ర - దేవరపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేవరపల్లి మండలంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని దేవరపల్లి తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మండల కేంద్రంలో దేవరపల్లి మెయిన్ పాఠశాల వద్ద అంబర్ సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న మూడు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో 2166మంది ఓటర్లకు, పురుషులు 1326 మంది స్త్రీలు 840 మంది ఉన్నారని ఆమె తెలిపారు . మధ్యాహ్నం 12 గంటల వరకు 25 శాతం ఓటు నమోదు అయినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ 62. 74 నమోదయింది

72.91శాతం ఓటింగ్ నమోదు

విశాలాంధ్ర - ఉంగ్రాజవరం: ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. 10 గంటల వరకు చురుకుగా సాగిన ఓటింగ్, అనంతరం ఎక్కువమంది ఓటర్లు రావడం బ్యాలెట్ పేపర్ పెద్దగా ఉండి మడతలు ఎక్కువగా ఉండడం తో ఓటింగ్ సరళి మందకొడిగా సాగింది. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2651 కాగా పోలింగ్ ముగిసే సమయానికి 72.91శాతం ఓటింగ్ పోల్ అయింది. పోలింగ్ ముగిసే సమయం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు తన ఓటు హక్కును ఉంగ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ లో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్ ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగేందుకు సహకరించిన వివిధ పార్టీల నాయకులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

రవాణాధికారి శ్రీనివాసరావుకు సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : మహా కుంభమేళా యాత్రకు కోనసీమ జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 26 బస్సులను నడపటం జరిగింది. ఈ బస్సులను నడపటానికి కీలక పాత్ర పోషించి సహాయ సహకారాలు అందించిన కోనసీమ జిల్లా ప్రజా రవాణాధికారి ఎం శ్రీనివాసరావుని గురువారం అమలాపురం డిపోలో డిపో మేనేజర్ సిహెచ్ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో డిపో సిబ్బంది ఘనంగా సత్కరించారు. అమలాపురం డిపో నుండి కుంభమేళా యాత్రకు స్పెషల్ బస్సులను ఆపరేట్ చేయుటకు కృషి చేసిన ఓపిఆర్యస్ కౌంటర్ సిబ్బందిని, జిఅర్ఎల్ దేవి గ్యారేజ్ ఇంచార్జ్, ప్రతిమా కుమారి ట్రాఫిక్ ఇంచార్జ్, నాగరాజు బుకింగ్ సూపర్వైసర్, వరహాలబాబు ఓపిఆర్యస్ సూపర్వైసర్కు బహుమతులిచ్చి అభినందించారు.

కడియపులంకలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, కడియపులంక గ్రామంలో, శ్రీ అపర్ణా సమేత అనంతేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మార్గాని సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఏర్పాటుచేసిన మండపేట శ్రీ కళా కూచిపూడి నాట్యాలయం నాట్యాచారిణి ఎస్ భవాని సత్యనారాయణ శిష్య బృందం నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారులకు ఆలయ కమిటీ చైర్మన్ మార్గాని సత్యనారాయణ మాజీ ఎంపీపీ మార్గాని లక్ష్మి చేతుల మీదుగా మెమొంటోలు అందజేసారు. అలానే నాట్యాచారిణి భవాని సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

67.19 శాతం ఓటింగు నమోదు

విశాలాంధ్ర - గోపాలపురం : గ్రాడ్యూట్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో 67.19 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకున్నట్లు అసి స్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అజయ్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లా డుతూ గోపాలపురంలో పోలింగ్ కేంద్రం నెంబర్ 259, 260, 261 పరిధిలో 177 ఓట్లు గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయని, 1194 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియ విధానాన్ని అడిషనల్ ఎస్పీ ఆర్ వి సుబ్బరాజు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మాజీమంత్రి కేఎస్ జవ హర్ ఎన్నికలు జరుగుతున్న తీరుని పరిశీలించారు. ఈ ఎన్నికలను ఉద్యోగం, వ్యాపారం, ఇతర కారణాలవల్ల సుదూర ప్రాంతాలలో ఉంటున్న గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకో లేకపోయారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోంది

విశాలాంధ్ర- రాజమండ్రి: రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని మాజీ ఎంఎల్‌ఏ, జక్కంపూడి రాజా విమర్శించారు. పరిపాలన గాలికి వది లేసిన కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతుం దన్నారు.వైఎస్‌ఆర్ సిపి నాయకుడు పోసాని మురళీ కృష్ణ అరెస్ట్‌పై ఆయన సందించారు.గడిచిన తొమ్మిది నెలల పాలనలో రాష్ట్రంలో అధికార కూటమి ఏదోరకంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేస్తోందన్ని విమర్శిం చారు.వైఎస్‌ఆర్ సిపి నాయకులపై అక్రమ కేసులు పెట్ట రాత్రిపూట అరెస్ట్‌లు చేసి మహిళను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్యం బాగోలేదని చెప్పినా,అవేమి పట్టించుకోకుండా , అధికారం ఉంది అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు నేటికి అమలు చేయలేదని వెంటనే వాటిని అమలు చెయ్యాలన్నారు. గద్దెనెక్కించిన ప్రజలే గద్దె దించుతారని హెచ్చరించారు.ప్రజలు తిరుగుబాటుకి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

70.41 శాతం పోలింగ్ నమోదు

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని ఐదు పోలింగ్ కేంద్రాల్లో గురు వారం జరిగిన శాసనమండలి ఎన్నికల్లో రాజోలులో 70.41 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. మండలంలో మొత్తం 3390 మంది ఓటర్లకు గాను 2387 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో 1325 మంది పురుష ఓటర్లు కాగ, 1062 మంది మహిళా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఎటు వంటి సం ఘటన జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రత్తిపాడులో ప్రశాంతంగా జరిగాయి. ప్రత్తిపాడు ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రా ల్లో మండలంలో 1243 మంది ఓటర్లు ఉండగా దీంట్లో 934 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ భావన, పెద్దా పురం ఆర్డీవో శ్రీరమణి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ బివిఎస్ అప్పారావు, ఎస్సై ఎస్ సూర్యకాంతం ఆధ్వర్యంలో పోలీసు బం దోబస్తు నిర్వహించారు. మండలంలో 75% ఓటు నమోదయిందని తహశీల్దారు సూర్యప్రభ తెలియజేశారు.

యు కొత్తపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం కొత్తపల్లి మండలంలో ప్రశాంతమైన

వాతావరణంలో ముగిసాయి. సమయానికి అధికారులు హాజరై ఓట్ల పక్రియ ప్రారంభించారు. మండలవ్యాప్తంగా 1824 పట్టభద్రుల ఓట్లు హక్కు కలిగి ఉండగా 1320 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద ప్రజలు బారులు తీరారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద అత్యవసర మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసారు. మండలంలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు.

అనపర్తి : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా అనపర్తి నియోజవర్గంలోని మూడు మండలాల్లో ప్రశాంతం గా పోలింగ్ ముగిసింది. గురువారం అనపర్తి పిఎస్ 150లో పురుషులు 517, మహిళలు 328 గ్రాడ్యు యేట్ ఓటర్లు ఉండగా పురుషులు 322, మహిళలు 192 మంది ఓటు హక్కు (60.83 శాతం) వినియో గించుకున్నారు. పిఎస్ 151 లో పురుషులు 485, మహి ళలు 328 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 275, మహిళలు 168 మంది ఓటు హక్కు (54.48శాతం) వినియోగించుకున్నారు. పిఎస్ 152 లో పురుషులు 412, మహిళలు 279 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 252, మహిళలు 293 మంది ఓటు హక్కు (78.87శాతం) విని యోగించు కున్నారు. బిక్కవోలు పిఎస్ 147 లో పురుషులు 363, మహిళలు 370 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉం డగా పురు షులు 332, మహిళలు 186 మంది ఓటు హక్కు (70.8 శాతం) వినియోగించుకున్నారు. పిఎస్ 148 లో పురుషులు 561, మహిళలు 133 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 314, మహిళలు 202 మంది ఓటు హక్కు (74.35 శాతం) వినియోగించు కు న్నారు. పిఎస్ 149 లో పురుషులు 561, మహి ళలు 206 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 122, మహిళలు 103 మంది ఓటు హక్కు (44.82 శాతం) వినియోగించుకున్నారు. రంగంపేట పిఎస్ 44 లో పురుషులు 493, మహిళలు 201 గ్రాడ్యుయేట్ ఓటర్లలో పురుషులు 376, మహిళలు 148 మంది ఓటు హక్కు (75.5 శాతం) వినియోగించుకున్నారు.పిఎస్ 45లో పురుషులు 405, మహిళలు 190 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా పురుషులు 369, మహిళలు 88 మంది ఓటు (76.71శాతం) వినియోగించుకున్నారు.

సాత్విక్ సాయిరాజ్ కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : పితృ వియోగంతో బాధపడుతున్న అంతర్జాతీయ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ సోదరులను అమలాపురం పాత్రికేయులు గురువారం పరామర్శించారు. ఉపాధ్యాయులు రంకి రెడ్డి కాశీ విశ్వనాథం ఇటీవల గుండె పోటుతో కన్నుమూశారు. వారి ఇంటి వద్ద కాశీ కుమారులు, సోదరులు కుటుంబీకులను అమ లాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించి, ప్ర గాఢ సానుభూతి తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్య క్షులు కొండేపూడి సత్య నారాయణ, కోశాధి కారి గారపాటి పండుబాబు, జర్నలిస్టులు కనకాల దొర బాబు, సిహెచ్ సుబ్రహ్మణ్యంలు పరామర్శించి ఓదార్చారు. కాశీ చిత్రపటంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కరపలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతం

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో ఎటువంటి వివాదాలు, ఘర్షణలు లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కరప మండ లానికి సంబంధించి మూడు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. మొత్తం 2,457 మంది ఓటర్లు వుండగా 1760 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. 72% పోలింగ్ జరిగింది. 1140 మంది పురుషులు 630 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించు కున్నారని తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ పేర్కొన్నారు.

కక్ష సాధింపునకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-రాజమండ్రి సిటీ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు విమర్శించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ముందు చంద్రబాబు క్రెడిబు లిటి కోల్పోతున్నారని, భావించిన పవన్ కళ్యాణ్ బిజెపిని ఒపించి పొత్తు కలిపారని గుర్తు చేసారు.ఈమూడు పార్టీలు అమలు కాని హామీలతో ప్రజలను నమ్మించి గెలిచారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీ లు అమలు చేయకపోవడంతో ప్రజలు మోసపోయామని గ్రహించారని అన్నారు.ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, వైఎస్ఆర్ సిపిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని అన్నారు.పాలన లోని లోపాల నుండి భయటపడేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తు న్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలు ఉండట, అయితే ఈప్రభుత్వం చేస్తున్న అరాచకం అంతా ఇంతా కాదన్నారు. ఎన్నికల ముందు సంపద సృష్టి స్తానని పదే పదే చెప్పిన చంద్రబాబు నాయుడు ఏసంపద సృష్టించాడో ఓట్లు వేసిన ప్రజలకు వివరించాలని వేణు నిలదీసారు.ఎన్నికల ముందు ఏడు లక్షల 53 వేల రూపాయిలు అప్పులు ఇన్నాయని చెప్పిన చంద్రబాబు నేడు మాట మార్చి 14 లక్షల 50 వేల రూపాయిలని ఎలా చెప్తున్నారని నిలదీసారు. కక్ష సాధింపే ప్రధానంగా పాలన చేస్తున్నారని, దానిలో భాగంగానే వైసిపి నాయకులు వంశీ, పోసాని కృష్ణలపై అక్రమ కేలు పెట్టి అరెస్ట్ చేసారని అన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఇన్చార్జి తహశీల్దార్ సునీల్ కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యం, గ్రామ పంచాయతీ కార్యాలయం లలో ఏర్పాటు చేసినపోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కున్నారు. మండలంలో మొత్తం 1905 మంది ఓటర్లు ఉండగా 1369 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారని 71.8 శాతం నమోదయిందని తహసీల్దార్ తెలిపారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది.

సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏముంటే అది', 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.

మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ప. నం.	ఎక్కౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	LP000000029930 & LP000000051738 బాల బాలాజీ పాపోల్పుల (రుణగ్రహీత), కరుణ మహాలక్ష్మి పాపోల్పుల (సహ-రుణగ్రహీత)	డిమాండ్ నోటీసు తేదీ: 19-జూన్-2023 & మొత్తం 12-06-2023 నాటికి రూ.1411847 & రూ.279281 + వడ్డీ, వ్యయం వగైరా & 18-01-2025	ఆర్.ఎస్.నం. 505/4, 505/5, 505/17, మలికిపురం సబ్-రిజిస్ట్రార్, డోర్ నం.7-61 దగ్గర, శంకరగుప్తం, మలికిపురం మండలం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533250.	రూ.2848260/- రూ.284826/-	31-03-2025 సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 29-03-25 సా.5:00 గం. వరకు. 17-03-2025
2.	LP0000000103516 వీలు రాము (రుణగ్రహీత), వీలు సత్యకుమారి (సహ-రుణగ్రహీత) అరిగెల పెద్దిరాజు (హామీదారు)	డిమాండ్ నోటీసు తేదీ: 20-01-2024 & మొత్తం 16-01-2024 నాటికి 1600167 + వడ్డీ, వ్యయం వగైరా & 02-01-2025	ఆర్.ఎస్.నం. 24-8 బి, పెదగడవిల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఉప్పలగుప్తం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 533222, ఆస్తి విస్తీర్ణం: 145 చదరపు గజాలు.	రూ.2278608/- రూ.227861/-	31-03-2025 సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 29-03-25 సా.5:00 గం. వరకు. 17-03-2025
3.	LP000000025937 వెంకటేశ్వరరావు రోల (రుణగ్రహీత), లక్ష్మి రోల (సహ-రుణగ్రహీత)	డిమాండ్ నోటీసు తేదీ: 20-04-2024 & మొత్తం 16-04-2024 నాటికి 1542011 + వడ్డీ, వ్యయం వగైరా & 02-01-2025	ఆంధ్రప్రదేశ్,533229, తూర్పుగోదావరిజిల్లా,కొత్తపేట మం డలం, కొత్తపేటగ్రామం, కొత్త పేట గ్రామ పంచాయతీ, కొత్త డోర్ నం.3-107, పాత డోర్ నం.3-83, సవరించిన సర్వే నం.635/1లో జిరాయితీ మెరక, 112.5 చదరపు గజాల విస్తీర్ణపు ప్లాట్/నిర్మిత ప్రదేశము.మెరక.112.5చ॥గ॥ప్లాట్/నిర్మిత ప్రదేశం.	రూ.2245870/- రూ.224587/-	31-03-2025 సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 29-03-25 సా.5:00 గం. వరకు. 17-03-2025

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది.ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్ -2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/ 9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net.
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి - నీలపల్లి రాజు రెడ్డి సంప్రదించు నం.: 9949600034

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 28.02.2025
ప్రదేశము : తూర్పుగోదావరి

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

బారులు తీరిన పట్టబద్రులు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణం లోనే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సామర్లకోటలోని బచ్చు ఫౌండేషన్‌లో మూడు పోలింగ్ కేంద్రాలు యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్లో నిలుచున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో సామర్లకోట మండలంలో ఓటర్లు పురుషులు 2538, మహిళలు 1752 మొత్తము 4290. ఉండగా సాయంత్రం పోలింగ్ ముగిసేటప్పటికి మొత్తము ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్స్ పురుషులు 1736 (68.40%) స్త్రీలు 1074 (61.30%) మొత్తము- 2810 (65.50%). ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో తన కుమారుడు రంగనాగ్ కలిసి ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు.

సీతానగరంలో 70.38 శాతం ఓటు నమోదు

విశాలాంధ్ర - సీతానగరం : ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రులకు ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రమైన సీతానగరంలో రెండు పోలింగ్ కేంద్రాల్లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీనిలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉత్తర,దక్షిణ కారిడార్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరుకు ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ సీతానగరం మండలంలో మొత్తం 1516 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా వారిలో 1067 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 70.38 శాతం నమోదు అయ్యిందన్నారు. కాగా సాయత్రం నాలుగు గంటల లోపు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లుకు రసీదులు అందించి పోలీగ్ పూర్తి చేశామన్నారు. దీంతో నాలుగున్నర అయ్యే సరికి మొత్తం ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. కేంద్రాలు వద్దకు వచ్చే ఓటర్లకు సెల్ ఫోన్లు సైతం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బద్రపరిచినట్లు తెలిపారు.

ఏలేశ్వరంలో 74.75 శాతం ఓటు నమోదు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎన్నికల్లో 1929 మంది ఓటర్లు ఉండగా కేవలం 1442 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఏలేశ్వరం తహశీల్దార్ కె కుశరాజ్ 74.75 శాతం ఓటింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, పిడిఎఫ్ అభ్యర్థి డివి రాఘవులు మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై రామ లింగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

సాధారణ ఎన్నికల తరహాలోనే పట్టభద్రుల ఓటింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు
- నియోజకవర్గంలో 8529 గాను5536 మంది ఓటు హక్కు వినియోగం

విశాలాంధ్ర - నిడదవోలు : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా ముగిసాయి. తూర్పు గోదావరి జిల్లాలోని నిడదవోలు నియోజకవర్గం లోని 12 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గం లో 8529 ఓట్లకు గాను సాయంత్రం నాలుగు గంటల సమయానికి 5536 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిడదవోలులో 3952ఓట్లకు గాను 2353 మంది, పెరవలిలో 1926 ఓట్లకు గాను 1317 మంది, ఉండ్రాజవరంలో 2651 ఓట్లకు గాను 1866 మంది గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును వి యోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టరేట్ డి ఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం వెబ్ కాస్టింగ్ ద్వారా పర్య వేక్షించారు. నియోజకవర్గం లో 8529 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కును నమోదు చేసుకున్నప్పటికీ ఓటు విలువ పై అవగాహన లేని సాధారణ ఓటరు మాదిరిగా కేవలం 5536 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో కేవలం 60 శాతం మాత్రమే తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, పర్యటక సాంస్కృ తిక, సినీమాటో గ్రఫీ శాఖ మాత్యు లు కందులు దుర్గేష్ ఎన్నికలు జరుగుతున్నా కేంద్రాలను పర్యవేక్షించి, ఎన్నికల జరుగుతున్న తీరును పరిశీలించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు, ఇం ఛార్జి తెలుగుదేశం ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు తన ఓటు హక్కు వినియోగించుకోగ, నిడదవోలు మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ తమ ఓటు హక్కును నిడదవోలులో వినియోగిం చుకున్నారు. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో నిడదవోలులో జరిగిన ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

రాజానగరంలో 62.73 శాతం నమోదు

విశాలాంధ్ర - రాజానగరం : ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రులకు ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రమైన రాజా నగరంలో మూడు పోలింగ్ కేంద్రాల్లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.దీనిలో భాగంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం ప్రాంగణం లోని తహశీల్దార్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయం, సీడీపీవో కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరుకు ఎన్నికలు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు దాదాపు యువత తరలిరావడంతో ఎంపిడివో కార్యాలయం ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జి.ఏ.ఎల్. సత్యవతి దేవి మాట్లాడుతూ రాజానగరం మండలంలో మొత్తం 2522 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1632, మహిళలు 890 మంది ఉండగా తహశీల్దార్ కార్యాలయం పోలింగ్ కేంద్రం(78)లో పురుషులు 363 మంది మహిళలు 169 మంది , మండల మహిళా సమాఖ్య కార్యాలయం పోలింగ్ కేంద్రం(79)లో పురుష లు 373 మంది మహిళలు 176 మంది , సీడీపీవో కార్యాలయం పోలింగ్ కేంద్రం (80)లో పురుషులు 318 మంది మహిళలు 183 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు.దీంతో మొత్తం 1582 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 62.73 శాతం నమోదు అయ్యిందన్నారు. కాగా సాయత్రం నాలుగు గంటల లోపు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లుకు రసీదులు అందించి పోలీగ్ పూర్తి చేశామన్నారు.దీంతో నాలుగున్నర అయ్యే సరికి మొత్తం ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. కేంద్రాలు వద్దకు వచ్చే ఓటర్లకు సెల్ ఫోన్లు సైతం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బద్రపరిచినట్లు తెలిపారు.

లచ్చిరెడ్డిపాలెంలో అన్నదాన కార్యక్రమానికి రూ.5 వేలు విరాళం అందజేత

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలో వైసిపి నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా వీరభద్రులు సంబరంలో పాల్గొని అక్కడ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి రూ.5 వేలు విరాళం ట్రస్ట్ తరపున అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయి, గ్రామ పెద్ద నరహరిశెట్టి చంద్రం, గింజల వీరబాబు, గొర్రెల శీను, గింజల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే ధర్మవరం గ్రామంలో వార్డ్ మెంబర్ యాళ్ల ఏసు సోదరి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు, వార్డ్ మెంబర్ కుప్పిన శీను, బొల్లు నాగేశ్వరరావు, కోలా తాత బాబు, జువ్వల దొరబాబు, జువ్వల ముసలి, దడాల నాగభూషణం, ఇంటి వీర్రాజు, భాస్కర్, సామ్యూల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

66.84 శాతం పోలింగ్ నమోదు

- కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లాలో 98 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 04గంటల వరకు ఎక్కడా ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసిందని ఆయన తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏఆర్వో ఆధ్వర్యంలో వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో ఓటర్లకుగాను 70,540 మంది ఓటర్లకు 47,150మంది తమ హక్కు వినియోగించుకోగ 66.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఘనంగా కుక్కుటేశ్వరుడి రథోత్సవం

-పల్లకీ మోసిన పోలీసులు, భక్తులు
-భక్తులతో కిక్కిరిసిన ఉప్పాడ సెంటర్

విశాలాంధ్ర - పిఠాపురం : మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించే రథోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకీ మీద ఏర్పాటు చేయగా స్థానిక పోలీసులు, భక్తులు, ఆలయ అధికారులు పల్లకీని తమ భుజాలపై మోస్తూ...ఊరేగింపుగా పుర వీధుల గుండా స్థానిక శ్రీకుంతీ మాధవ స్వామి కోనేరు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో, పూల మాలలతో అలంకరించి రథోత్సవానికి ఏర్పాటు చేసిన రథంలోకి స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ట చేశారు. ఊరేగింపులో భాగంగా ఏర్పాటు చేసిన గరగనృత్యాలు, వివిధ రకాల వేషధారణలు, బ్యాండ్మేళం, బాజా భజంత్రిల నడుమ కన్నుల పండువగా ఊరేగింపు సాగింది. రథాలపేట మీదుగా ఉప్పాడ సెంటర్ దాకా రథాన్ని భక్తులు ఉరేగింపుగా తీసుకువచ్చారు. భక్తుల దర్శనార్థం స్వామి వారి రథాన్ని ఉప్పాడ సెంటర్లోనే నిలిపారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఆదేశాలతో, ఏఎస్పి దేవరాజ్ మనీష్ పాటిల్ నేతృత్వంలో పట్టణ సిఐ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రత్యేక బలగాల మధ్య భారీ బందోబస్తు నడుమ స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన అశేష జనంతో ఉప్పాడ సెంటర్ కిక్కిరిసిపోయింది.